# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**5 ఆగస్టు, 2022**

## బూటకపు, దళారీ భారత పాలక వర్గాల 75 సంవత్సరాల దినమయిన ఆగస్టు 15వ తేదీ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను బహిష్కరించండి!

బూటకపు దళారీ భారత పాలక వర్గాల 75 సంవత్సరాల దినమయిన ఆగస్టు 15వ తేదీ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను బహిష్కరించి, ఆ దినాన్ని నిరసన దినంగా పాటించవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ దేశ ప్రజలకు పిలుపునిస్తున్నది.

భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వంటి విప్లవ నాయకులు, బిర్సా ముండా, గూండాదూర్, గేండ్‌సింగ్, కొమురం భీం, అల్లూరి సీతారామరాజు వంటి ఆదివాసీ పోరాట నాయకులు, మరెందరో ప్రజలూ రక్తతర్పణ చేస్తూ బ్రిటిషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే, భారత బడా భూస్వామ్య, దళారీ బూర్జువా వర్గాలు ఈ స్వాతంత్ర్య పోరాటానికి ద్రోహం చేసాయి. బ్రిటిషు వారి నుంచి అధికార పగ్గాలు అందుకుని దేశంపై నయావలస దోపిడీని కొనసాగించాయి. భారతదేశం అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశంగా మారింది. ఆనాటి నుంచి దేశ దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పక్క దేశాన్ని మరింతగా సామ్రాజ్యవాదులకు అమ్మివేస్తూ, మరో పక్క 75 సంవత్సరాల నామమాత్రపు స్వాతంత్ర్యాన్ని పెద్ద ఎత్తున జరపబోతున్నాయి. దేశ ప్రాకృతిక వనరులను దోపిడీ చేస్తూ దళారీ వర్గాలు ప్రజలను మరింతగా పేదరికంలోకి నెడుతున్నాయి. రోజుకు 20 రూపాయల కంటే తక్కువ రాబడితో దేశంలో 77 శాతం మంది, అంటే 80 కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తుండగా, అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటున్నది.

ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ శతాబ్దాల నాటి బ్రాహ్మణీయ హిందుత్వ దోపిడీ సిద్ధాంతం పునాదిగా దేశ పాలక వర్గాలు పీడిత వర్గాలు, జాతులపై ఆధిపత్యం నెరపుతున్నారు. అధికార మార్పిడికి ముందు కాలంలోనే బ్రిటిషు సామ్రాజ్యవాదులకు దళారులుగా ఆవిర్భవించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ సామ్రాజ్యవాదుల ప్రయోజనాల దృష్ట్యా అనేక అంశాలలో ప్రజా వ్యతిరేక పాత్ర వహిస్తున్నది. నరేంద్ర మోదీ-అమిత్ షా ముఠా నేతృత్వంలో ప్రస్తుత బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భాజపా కేంద్ర ప్రభుత్వం దేశంలో అనేక మందిని పౌరులుగా గుర్తించ నిరాకరించే సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్‌పీఆర్‌లను ముందుకు తీసుకువచ్చింది. 'హిందు రాజ్యా'న్ని ఏర్పరచే తన ఎజెండాను దూకుడుగా అమలు చేస్తున్నది.

ప్రారంభంలో దేశ పాలక వర్గాలు పేదరిక నిర్మూలన, ఉపాధి, భూమి కల్పనకు పంచవర్ష ప్రణాళికను ప్రవేశపెట్టారు. కూడు, గుడ్డ, గూడు, తాగు నీళ్ల వంటి మౌలిక వసతులకు హామీనిచ్చారు. ఆయా ప్రభుత్వాలు అనేక 'సంస్కరణలు' చేపట్టాయి. అయితే అవన్నీ సామ్రాజ్యవాదుల, దేశ దళారీ పాలకుల ప్రయోజనాల కోసమే. దేశ ప్రజలకు కనీసంగా ఉపయోగపడలేదు. 75 సంవత్సరాల తరువాత కూడా దేశంలో సగానికి పైగా మంది జనాభా రోజుకు ఒక్కసారి మాత్రమే తింటారు. సామ్రాజ్యవాదులు నూతన రకాల మహమ్మారులను సృష్టిస్తుంటే ప్రజలు మాత్రం ఇంకా వాటిని తప్పించుకోలేని బలహీన పరిస్థితులలోనే జీవిస్తున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న ధరల వల్ల ప్రజలు తమ రోజువారీ సరుకులను కొనుగోలు చేయలేకపోతున్నారు. దళారీ పాలనలో దేశంలో బిలియనీర్ల సంఖ్య 90 నుంచి 140కి పెరిగింది. ఒక అంచనా ప్రకారం వీరి వద్దనున్న సంపద దేశంలో 55 శాతం ప్రజల వద్ద ఉనన్న సంపదతో సమానం.

దేశంలో భాజపా నరేంద్ర మోదీ నాయకత్వంలో పెరుగుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం దేశ యావత్తు పీడిత వర్గాల, ఆదివాసులు, దళితులు, మతపర అల్పసంఖ్యాకులు వంటి పీడిత సెక్షన్‌ల, మహిళల మౌలిక హక్కులను కాలరాచివేస్తున్నది. వారి అస్తిత్వం నాశనమవుతున్నది. వారి సంస్కృతి, భాష, ఆహార అలవాట్ల పట్ల అగౌరవంగా వ్యవహరిస్తున్నారు. దోపిడీ, పీడన, వివక్షలను సుగమం చేసేందుకు పదుల సంఖ్యలో చట్టాలు చేస్తున్నారు.

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భారత బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భాజపా చెప్పుకుంటుంది. వాస్తవంగా, పీడిత ప్రజల

తరపున, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా నిలబడే వారిని అరెస్టు చేస్తున్నారు, హత్య చేస్తున్నారు. ముఖ్యంగా విప్లవ పార్టీ, ప్రజా సంఘాలు, ప్రజా రాజ్యాధికార అంగాల నాయకులను, కేడర్‌లను బూటకపు ఎదురుకాల్పులలో క్రూరంగా హత్య గావిస్తున్నారు. గడచిన దశాబ్దాలలో నాటి తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట కాలంతో సహా ముప్ఫై వేల మంది విప్లవకారులను మట్టుబెట్టారు. మహిళా కేడర్‌లను, గ్రామస్తులను అత్యంత అమానవీయ పద్ధతిలో అత్యాచారం చేస్తున్నారు. కశ్మీరు జాతి విముక్తి పోరాటంలో 80 వేల మంది మిలిటెంట్‌లను కాల్చి చంపారు. మరిన్ని వేలమందిని ఈశాన్యంలో చంపివేసారు. న్యాయవ్యవస్థ రాజ్యం చేతిలో కీలుబొమ్మగా మారింది. పిటిషనర్‌లకు జరిమానా విధిస్తున్నారు. సామాజిక కార్యకర్తలే కాకుండా న్యాయవాదులు, చివరకు సినిమా నటుల వంటి వృత్తిపర వ్యక్తులు కూడా మినహాయింపు కాదు.

భాజపా పాలనలో దేశంలో ప్రజాస్వామిక వాతావరణం క్రమేపీ క్షీణిస్తున్నది. దానిని నడిపే హిందుత్వ నాయకులు హిందుత్వం ప్రతి పౌరుని 'జీవిత విధానం' కావాలని అంటారు. ప్రజల జీవిత ప్రతి పార్శ్వంలోనూ భారత రాజ్యం రోజు రోజుకూ మరింత అప్రజాస్వామికంగా, రాజ్యాంగవిరుద్ధంగా, లౌకికత్వానికి, ప్రజలకూ వ్యతిరేకంగా తయారవుతున్నది.

నిర్బంధం ప్రతిఘటనకు దారి తీస్తుంది. ప్రపంచంలో ఎక్కడో ఒక చోట, అనేక చోట్ల జ్వాలలు మండుతూనే ఉన్నాయి. దేశంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు ప్రస్తుత వ్యవస్థకు వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. కార్మికులు, రైతాంగం, మేధావులు, విద్యార్థులు, మహిళలు, దళిత, ఆదివాసీ, అల్పసంఖ్యాక ప్రజలు అసంతృప్తితో రగులుతున్నారు. మౌలిక జీవించే హక్కును నిలబెట్టుకోవడం కోసం మరింతగా పోరాటాలలోకి దిగుతున్నారు.

'ఘర్ ఘర్ తిరంగా' అంటూ దేశ ఫాసిస్టు పాలకులు ఎత్తిపట్టే మూడు రంగుల జెండా వల్ల ప్రజలకు దక్కిందేమీ లేదు. ఇంటింటా చీకటే ప్రతి కంటా కన్నీరే ఉన్నది. ఇది నిజమైన స్వాతంత్ర్యమని, భాజపా పాలనలో దేశం ముందుకు పోతున్నదనీ ప్రజలను నమ్మించడానికి తప్ప మరొకటి కాదు. భాజపా కేంద్ర ప్రభుత్వం కానీ, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కానీ ప్రజల రోజువారీ జీవిత సమస్యల గురించి ఏ మాత్రం శ్రద్ధ వహించదు. భాజపా కేంద్ర ప్రభుత్వం అర్ధవలస, అర్ధభూస్వామ్యంగా కొనసాగుతూ మరింత దళారీగా విస్తరణవాదిగా మారుతున్నది.

ఈ పరిస్థితిలో ప్రతి ఒక్కరం ముందడుగు వేసి సామ్రాజ్యవాదం, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, బడా భూస్వామ్య వర్గాలకు, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భాజపాకి వ్యతిరేకంగాను, దోపిడీ, అభద్రత లేని ప్రజా జీవనం కోసం, ప్రజాస్వామ్యం, సోషలిజం కోసం యావత్తు పీడిత వర్గాలను, పీడిత జాతులనూ ఐక్యం చేయాలి. ఈ సందర్భంగా, నూతన ప్రజాస్వామ్యం కోసం, ప్రజల రాజ్యాధికారం కోసం పోరాడుతామని శపథం చేయవలసిందిగా కేంద్ర కమిటీ యావత్తు పీడిత వర్గాలు, జాతులు, సెక్షన్‌లకు పిలుపునిస్తున్నది.


**అభయ్**

**అధికార ప్రతినిధి**

**కేంద్ర కమిటీ**